# EXTENSION ACTIVIIES BY NSS: PHOTO GALLARY DURING THE ACADEMIC YEAR 2021-22

5-6-21 kill cancer-Awareness program on 05-06-2021 at college campus






BUTTER MILK DISTRIBUTION  on 07-05-2022 at  kondapur villgae



# Blood donation-red cross  on 12-05-22 at college campus

## విజ్ఞాన్‌లో రక్తదాన శిబిరం..ప్రశంసాపత్రాల అందజేత

### -ఎన్ఎస్ఎస్ సేవాకార్యక్రమం

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:**

విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నెహ్రూయువకేంద్రం రంగారెడ్డి జిల్లా అధికారి టి.ఐసయ్య అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశిభిరంలో ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటీ ప్రతినిధులు దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఘట్‌కేసర్ మండలంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పలు చోట్ల సేవా, సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్త దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేయడమే అని అత్యవసర సమయాల్లో ఉపకరిస్తుందని విద్యార్థినులను అభినందించారు. సందర్భంగా రక్తదానం చేసిన 60 మంది విద్యార్థినులకు ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ ఎస్. వసంత చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో



కొండాపూర్ విజ్ఞాన్ కళాశాలలో జరిగిన రక్తదాన శిభిరంలో విద్యార్థిని ప్రశంసాపత్రం అందజేస్తున్న మున్సిపల్ కమీషనర్ వసంత

ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అప్పారావునాయుడు, ముత్తూట్ గ్రూప్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మల్లిఖార్జున్, సమన్వయ కర్త బి.కోటేశ్వరరావు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త Fri, 13 May 2022
https://epaper.vaartha.com/c/68004545




## రక్తదానం మరొకరికి ప్రాణదానం




రక్తదానం చేస్తున్న విద్యార్థినీలు

ఘట్‌కేసర్, మే 12 (ప్రభన్యూస్) : ఘట్‌కేసర్ మున్సిపల్ కొండా పూర్‌లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్‌కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినీల ఆధ్వ ర్యంలో గురువారం మెగారక్త దాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో జరిగిన ఈకార్యక్రమానికి నెహ్రూ యువజన కేంద్రం రంగారెడ్డి జిల్లా ఆఫీసర్ టి. ఐసయ్య, ముత్తూట్ ఫైనాన్స్ గ్రూఫ్ మేనేజర్ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కమీషనర్ వసంత ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మండలంలోని గ్రామాలలో అనేకసామాజిక కార్యక్రమాలు జరుపుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినీల సేవలను వారు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అప్పారావునాయుడుతో పాటు సుమారు 60 మందికి పైగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లికార్జున్, కోఆర్డినేటర్ బి, కోటేశ్వర్‌రావు, ఫ్యాకల్టీ హెచ్ఓడీలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 13 May 2022
https://epaper.prabhanews.com/c/68002444

## She team QR code App on 30-04-22 at college seminar hall




## Food donation on 7-3-22



## Importance of girl child education on 10-01-22




## Anti- Ragging on 05-08-2021



**Children-Pillars of the Society" on 08-11-2021 at ZPHS-Kondapur**







**Awareness of River Protection -21"** on **29-07-2021 at Musi river**



**Swachh Bharat** on 05.02.2022 at Ghatkesar

## పరిసరాలను శుభ్రం చేస్తున్న విజ్ఞాన్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5 (ప్రభన్యూస్) : ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీలు శనివారం హైదరాబాద్ జీవనది ఫౌండేషన్ అధ్యక్షులు లక్ష్మీదుర్గ ఆధ్వర్యంలో ఎదులాబాద్ గ్రామం కాలుష్య నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని లక్ష్మీనారాయణ చెరువు చుట్టూర ఉన్న చెత్తాచెదారాన్ని వేరు చేసి శ్రీరంగనాయక స్వామి ఆలయం పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉన్న భక్తులకు పాలిథిన్ కవర్లు వాడవద్దని. వాడినట్లయితే ప్రమాదం పొంచి ఉంటుందని తెలియజేశారు. అలాగే నినాదాలు చేస్తూ భక్తులకు గుడ్డనార సంచులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినీలచే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు చేయిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడుకు జీవనది ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి అభినంధించారు. ఈకార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లిఖార్జున్, బి. కోటేశ్వర్‌రావు, వివిధ గ్రూపుల హెచ్ఓడీలు, ఫ్యాకల్టీలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో కాలుష్య నియంత్రణపై విజ్ఞాన్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల అవగాహన

ఆంధ్రప్రభ Sun, 06 February 2022
https://epaper.prabhanews.com/c/66068866